క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



పెద్దవంగర: ఉపాధ్యాయుల సంక్షేమానికి పీఆర్టీయూ (టీఎస్) అండగా ఉంటుందని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేశ్ అన్నారు. మండలంలోని గంట్లకుంట ప్రాథమికోన్నత పాఠశాల్లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూ భిక్షపతి ఇటీవల మృతి చెందారు. పీఆర్టీయూ ఉపాధ్యాయ సంక్షేమ నిధి నుంచి రూ.కోటి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం జిల్లా కేంద్రంలోఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బద్రీనారాయణ, సతీష్ రెడ్డి, నాయకులు వెలిదే సురేష్, యాకుబ్ పాషా, విద్యాసాగర్, సమ్మయ్యలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో దుర్గా ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చీరిక ఉపేందర్ రెడ్డి, వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కొల్లు వెంకటరెడ్డి, కారింగుల దాసు, భాషా, యాకన్న పాల్గొన్నారు.

క్రీడాప్రాంగణం బోర్డు ధ్వంసం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని లక్ష్మీపురం (బి) గ్రామంలో క్రీడా ప్రాంగణం బోర్డును శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈసందర్భంగా ఆదివారం గ్రామ మాజీ సర్పంచ్ మహమ్మద్ షఫీయుద్దీన్ మాట్లాడుతూ సుమారు ఐదు సంవత్సరాల క్రితం ప్రైవేట్ వ్యక్తుల అధీనంలో ఉన్న 18గుంటల ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రీడాప్రాంగణం కోసమని బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. శనివారం రాత్రి అధికార పార్టీ అండదండలతో గ్రామ నాయకులు క్రీడాప్రాంగణం బోర్డును ధ్వంసం చేసి తొలగించారని పేర్కొన్నారు. జిల్లా, మండల అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చారి హరీశ్, వెంకన్న, తుర్క శ్రీనివాస్, చంద్రయ్య పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేక ఆరోపణలు

కొత్తగూడ: పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడ, గంగారం మండలాల్లో రోడ్లు, బ్రిడ్జిలకు అధిక మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుంటే తమకు మనుగడ సాధ్యం కాదని వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని రోపించారు. ఈ సమావేశంలో చల్ల నారాయణరెడ్డి, రూప్‌సింగ్, విజయ, వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అధికారికంగా నిర్వహించాలి

మహబూబాబాద్ అర్బన్: శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న అధికారికంగా నిర్వహించాలని బంజార వైద్యుడు నెహ్రూనాయక్ ఆదివారం రాష్ట్ర బీజేపీ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్‌కు మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

దాడులు ఆపాలి

గార్ల: ఆదివాసీ గిరిజనులపై కేంద్ర ప్రభుత్వం పోలీసు బలగాలతో కాల్పులు జరిపి, బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో హతమార్చడాన్ని వెంటనే మానుకోవాలని ఏఐటీఎఫ్ రాష్ట్ర నాయకుడు జి.సక్రు డిమాండ్ చేశాడు. ఆదివారం మండలం లోని చిన్నకిష్టాపురం గ్రామంలో ఇంద్రవెల్లి అమరవీరుల నిరసన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, కిషన్, రాంబాబు, కౌసల్య, సతీష్, సురేష్ పాల్గొన్నారు.

సన్మానం

తొర్రూరు: గణిత శాస్త్రంలో విశేష కృషి చేసి విద్యార్థులకు సులభంగా రీతిలో బోధన చేపట్టినందుకుగాను మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన డాక్టర్ అడ్లూరి నర్సింహమూర్తిని సన్మానించారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లయన్స్‌క్లబ్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్సింహమూర్తికి గణిత విపంచి బిరుదు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ హరిప్రసాద్, రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనర్సింహారావు, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య పాల్గొన్నారు.

ప్రారంభమెప్పుడో?

- నిర్మాణం పూర్తయి రెండేళ్లు
- పెండింగ్ బిల్లులతో ప్రారంభం కాని పాఠశాల అదనపు గదులు
- వినియోగంలోకి తేవాలని కోరుతున్న మండల ప్రజలు



నిర్మాణం పూర్తయి ప్రారంభానికి నోచుకోని అదనపు గది

నర్సింహులపేట: మండల కేంద్రంలోని సీపీఎస్, హైస్కూల్‌లో విద్యార్థులకు మంజూరైన అదనపు గదుల నిర్మాణం పూర్తయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ప్రారంభం కాలేదు. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల అభివృద్ధి కోసం ఎంపికైన పాఠశాలలకు నిధులను మంజూరు చేశారు. ఒక్కొక్క పాఠశాలకు సుమారు రూ.12లక్షల నిధులను మంజూరు చేశారు. ఎంపికైన 12పాఠశాలలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేశారు. నర్సింహులపేట సీపీఎస్‌లో రూ.12లక్షలతో రెండు అదనపు గదులు, హైస్కూల్లో రూ.12లక్షలతో రెండు గదులను నిర్మించారు. గదుల నిర్మాణం పూర్తయి సుమారుగా రెండు సంవత్సరాలు గడుస్తున్న బిల్లుల పెండింగ్ అంటు కంట్రాక్టర్లు గదులను పాఠశాలలకు అప్పజెప్పకపోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయి. వచ్చే జూన్‌లో పాఠశాల ప్రారంభం నాటికైనా గదుల ప్రారంభానికి మోక్షం కలిగేనా అంటు ప్రజలు అరోపణలు చేస్తున్నారు. గదులు పూర్తయి తాళాలు వేయడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటి వరకు సుమారుగా రూ.2లక్షలు మాత్రమే వచ్చాయని, చాలా ఇబ్బంది పడుతున్నామని, అందుకే గదులను పాఠశాలలకు అప్పజెప్పలేదని కంట్రాక్టర్ల ద్వారా తెలుస్తోంది. ప్రభుత్వం విద్య కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా నడుస్తున్నా.. నిధులు విడుదల కాకపోవడంతో అటు విద్యార్థులు.. ఇటు నిర్మాణం చేసిన కంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి నిధులను విడుదల చేసి, నిరుపయోగంగా ఉన్న అదనపు గది వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



మహబూబాబాద్ రూరల్: ప్రసంగిస్తున్న రెవరెండ్ ఫాదర్ వి.దైవప్రతాప్



మహబూబాబాద్ రూరల్: ఎల్లన్నద్దాయి చర్చిలో..



కేసముద్రం: ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు



దోర్నకల్: ఈస్టర్ వేడుకలకు హాజరైన భక్తులు

ఏసుక్రీస్తు పునరుత్థానం పొందిన (క్రీస్తు మళ్లీ బతికి రావడం) రోజును పురస్కరించుకుని క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిల్లో సందడి వాతావరణం నెలకొంది. - సాక్షి నెట్‌వర్క్

దళారులను నమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నెల్లికుదురు: కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. మండలంలోని శ్రీరామగిరి, ఎర్రబెల్లిగూడెం, మేచరాజుపల్లి సొసైటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం సొసైటీ చైర్మన్లు గుండ వెంకన్న, పానుగోటి దేవేందర్‌రావు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న రూ.500బోనస్‌తో సన్నరకం ధాన్యం సాగు పెరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్యపాల్‌రెడ్డి, నాళ్ళం యాదగిరి, పట్నం శెట్టి నాగరాజు,అధికారులు, రైతులు పాల్గొన్నారు.

వార్డెన్‌పై చర్య తీసుకోవాలి

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థిని అదృశ్యమైన సంఘటనలో వార్డెన్ అనితపై చర్య తీసుకుని, విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి తేజావత్ వాసునాయక్, జిల్లా అధ్యక్షుడు బోడ రమేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో అజ్మీర బాలునాయక్, జైల్‌సింగ్‌నాయక్, సురేష్‌నాయక్, రవీందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన గిరిజన విద్యార్థి



గార్ల: మండలంలోని పుల్లూరు గ్రామ పంచాయతీ సూర్యాతండాకు చెందిన గిరిజన విద్యార్థి గూగులోత్ పాల్‌జాషువా జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబర్చి ఆలిండియాలో 1882 ర్యాంకు సాధించాడు. సూర్యాతండాకు చెందిన రైతు గూగులోత్ కృష్ణ, శాంతాబాయి దంపతుల కుమారుడు పాల్‌జాషువా ఖమ్మంలోని ప్రైవేటు కళాశాలలో ఇంటర్ పూర్తిచేశాడు. పాల్ జాషువాను తల్లిదండ్రులు, తండావాసులు అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థులు

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2005–06 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పసునాది విజయ్, రావుల నరేష్, అనంతగిరి సురేష్, గూడ నరేష్, మహేష్, గాడిపెల్లి సతీష్, గాడిపెల్లి జీవన్, గాడిపెల్లి సోమన్న, మిత్తింటి హేమంత్, చీకటి స్వాతి, అజీమా, సంధ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయం కోసం పోరాడుదాం



మాట్లాడుతున్న కిషన్‌నాయక్

నెహ్రూసెంటర్: ఇంద్రవెల్లి అమరవీరుల ఆశయ సాధన కోసం పోరాటాలు నిర్వహించాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు కిషన్‌నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ హరినాయక్ అన్నారు. ఇంద్రవెల్లి అమరవీరులను స్మరిస్తూ జిల్లా కేంద్రంలోని కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి ఆదివారం నివాళులర్పించారు. ఇంద్రవెల్లి గ్రామంలో ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూములకు, అటవీ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో అటవీ సంపదను దోచుకునే ప్రభుత్వాల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం మహిళా నాయకురాలు వట్టం బాగ్యమ్మ, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు సామ పాపయ్య, కార్యదర్శి బట్టు చైతన్య, కుర్ర మహేష్, తదితరులు పాల్గొన్నారు.

వేం నరేందర్‌రెడ్డికి ఘన సన్మానం



కేసముద్రం: వేం నరేందర్‌రెడ్డిని, ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

కేసముద్రం/మహబూబాబాద్ రూరల్: కేసముద్రం మున్సిపాలిటీకి ఫైర్‌స్టేషన్, అంబేద్కర్ భవనానికి రూ.1.50కోట్లు, షాదీఖానాకు రూ.80లక్షల నిధులను మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండలంలోని అర్పనపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని, ఎమ్మెల్యే భుక్య మురళీనాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పలువురు నాయకులు ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సామల నర్సయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాల సాగర్, శ్రీభక్త మార్కండేయ దేవాలయ కమిటీ అధ్యక్షుడు కైరంకొండ వీరన్న బొకేలు అందజేసి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, గుగులోతు దస్రూనాయక్, బండారు దయాకర్, రావుల మురళీ, అయూబ్‌ఖాన్, పోలెపాక నాగరాజు పాల్గొన్నారు.

వేం నరేందర్‌రెడ్డికి వినతి

కేసముద్రం: మున్సిపాలిటీ కేంద్రంలో నిర్మిస్తున్న పద్మశాలి భవనానికి నిధులను మంజూరు చేయాలని మండలంలోని అర్పనపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సలహదారు వేం నరేందర్‌రెడ్డికి, పద్మశాలి సంఘం నాయకులు ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి సురేందర్, గుల్లెపల్లి రాజేష్, రుద్ర శ్రీకాంత్, కుమారస్వామి, రాజు పాల్గొన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వేం నరేందర్‌రెడ్డికి సంఘం రాష్ట్ర నాయకులు బుచ్చిపాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, లెంకల సంతోష్‌రెడ్డి, వీరన్న, ఉపేందర్, నాగరాజు, ప్రవీణ్‌లు వినతి పత్రాన్ని అందజేశారు.

షెడ్యూల్డ్ గ్రామాలుగా ప్రకటించాలి



మాట్లాడుతున్న సుధాకర్

మహబూబాబాద్ రూరల్: ఆదివాసీ గ్రామాలను షెడ్యూల్డ్ గ్రామాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తాటి సుధాకర్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల గ్రామంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మైదాన ప్రాంత గ్రామాలుగా ఆదివాసీ గూడెలు ఉండడం వలన ఇక్కడున్న ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీల హక్కులు పరిరక్షణ కోసం వచ్చే నెల 5న సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ములుగు కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నామని పేర్కొన్నారు. జిల్లా ఆదివాసీ సమాజం పాల్గొని ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గుమ్మడి గణేష్, రేగ కృష్ణ, తాటి మురళీ, తాటి ప్రభాకర్, రేగ ప్రశాంత్, సోలం లోకేష్, బూర్క నందు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: ఈనెల 21,22 తేదీల్లో హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో జరగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రావణ్, యాకయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తరలింపుపై హర్షం

మరిపెడ రూరల్: మండలంలోని వీరారం గ్రామంలో కొనుగోలు కేంద్రం నుంచి మొదటి ధాన్యం లారీ లోడు తరలింపుపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

కరపత్రాల ఆవిష్కరణ

కేసముద్రం: మేడే వేడుకలను విజయవంతం చేయాలని ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల వెంకన్న, దారావత్ వీరన్న, సామ శ్రీనివాస్‌రెడ్డి, బోడ వీరన్న పాల్గొన్నారు.

బీజేపీ కుట్రలను తరిమికొడదాం..

గంగారం: బీజేపీ కుట్రలను తరిమికొడదామని.. రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కాంగ్రెస్ మండల ఇన్‌చార్జ్ సుంకరబోయిన మొగిళి, మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తిరుమలగండి గండి, పుట్టల భూపతి, మడగూడెం, గంగారం, పందెం, కోడిశెలమిట్టల గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు.

నేడు సీపీఐ నిరసన ధర్నా

నెహ్రూసెంటర్: పెంచిన గ్యాస్, నిత్యావసర ధరలను తగ్గించాలని, వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో నేడు నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి ఆదివారం తెలిపారు.

జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

తొర్రూరు: బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ఈనెల 24 జిల్లా కేంద్రంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు హోమ భిక్షపతి అన్నారు. ఏఐటీసీ, సీఐటీయూ, టీయూసీఐ జాయింట్ సమావేశాన్ని ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో విశ్రాంతి భవనంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు శ్రీను, లక్ష్మణ్, పుల్లయ్య, వెంకన్న, ప్రభాకర్ పాల్గొన్నారు.

వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు

తొర్రూరు రూరల్: నేటి పోటీ ప్రపంచంలోని విద్యా రంగంలోని వృత్తి విద్యా ద్వారానే యువతి, యువకులకు ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తాయని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేవై నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని వెలికట్ట గ్రామశివారులో నూతనంగా ఏర్పాటు చేసిన శారద ఐటీఐ కళాశాలను రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేవై నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జాటోతు రమేశ్, ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మరిపెడ రూరల్: మండలంలోని తానంచర్ల శివారు పాలేరు వాగు ఒడ్డున స్వయంభుగా వెలిసిన మహిమ గల అమ్మవారు గంగాభవాన్ని జాతరను విజయవంతం చేయాలని తెలంగాణ సమాచార హక్కు మాజీ కమిషనర్ (ఆర్టీఐ) గుగులోతు శంకర్‌నాయక్ భక్తులను కోరారు. ఆదివారం మొదటి రోజు జాతరకు హాజరైన శంకర్‌నాయక్ అక్కడి గంగాభవాన్ని అమ్మవారిని దర్శించుకున్నారు.

దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారితండాలో దుర్గమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ఆదివారం ఘనంగా ప్రతిష్ఠాపన చేశారు. తండావాసులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పోలెపల్లి నెహ్రూరెడ్డి, జాటోత్ సుజాతహరీశ్ నాయక్, భిక్షపతి, బానోతు బాలునాయక్ పాల్గొన్నారు.

కంకర లారీకి తప్పిన ముప్పు

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రం నుంచి నెల్లికుదురు వైపు కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ లారీ ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ఒక్కసారిగా టైర్ పేలింది. ఇదే సమయంలో అటుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి

నెల్లికుదురు: మండల కేంద్రంలో నూతన గ్రంథాలయాన్ని నిర్మించి, అప్‌గ్రేడ్ చేయాలని జర్నలిస్టు బొడ్డు అశోక్ కోరాడు. ఈమేరకు హన్మకొండలోని హరిత కావేరి హోటల్లో ఆదివారం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్‌కు వినతిపత్రం అందించారు.

నివాళి

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీ అనుచరుడు ముత్యం వెంకన్న తండ్రి ముత్యం బిక్షం ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్ నాయక్‌లు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

బైక్‌ను ఢీకొట్టిన ట్రాక్టర్.. యువకుడి మృతి

మోత్కూరు: బైక్‌ను ట్రాక్టర్ ఢీకొట్టడంతో యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దంతాలపల్లి మండలం నిదానపురం గ్రామానికి చెందిన కాక గణేశ్(23), సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన పులిబచ్చల సంపత్‌తో కలిసి ద్విచక్రవాహనంపై హైదరాబాద్‌కు వెళ్తున్నారు. మార్గమధ్యలో యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గణేశ్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. వెనుక కూర్చున్న సంపత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సంపత్ తలకు హెల్మెట్ ధరించడంతో ప్రాణాలతో బయటపడినట్లు గ్రామస్తులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గణేశ్ మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.నాగరాజు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

కురవి: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని కొత్తూరు(జీ) వద్ద ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఇల్లెందు మండలం మడంపల్లి గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై మహబూబాబాద్‌లోని ఓ వివాహ వేడుకకు హాజరయ్యాడు. మహబూబాబాద్ నుంచి ఇల్లెందు వైపు బైక్‌పై వెళ్తున్నాడు. బైక్ అదుపు తప్పి కొత్తూరు (జీ)–పెద్దతండా మధ్య భద్రాచలం ప్రధాన రహదారి పక్కన గుంతలో పడిపోయాడు. దీంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడిని 108లో మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్



విగ్రహం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

గూడూరు: పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే మురళీనాయక్, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గాజులగట్టుకు చెందిన గోపగాని మహేందర్‌గౌడ్ అనే జిల్లా కాంగ్రెస్ నాయకుడు ప్రమాదవశాత్తు మృతిచెందిన విషయం తెలిసిందే. ఆదివారం ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎమ్మెల్యేతోపాటు డీసీసీ అధ్యక్షుడు ఆవిష్కరించారు. పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్టె వెంకన్న, ఎడ్ల నరేష్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, తదితరులు పాల్గొన్నారు.